
# పరిశోధన

**- ప్రతాప రవిశంకర్**



**ప్రతి నమస్కారం చేసి అతడిని కూర్చోమని చెప్పింది పుష్పలత. ఆమె ముందు బల్ల ఎదురుగా వున్న కుర్చీలో కూర్చున్నాడు రాధాకృష్ణ.**

**"చెప్పండి ఏం పనిమీద వచ్చారు?" అనడిగింది రాధాకృష్ణను కొంచెం పరిశీలనగా చూస్తూ. ఇంతకుముందెప్పుడూ అతడిని చూసిన గుర్తు లేదు. పూర్తిగా కొత్త మనిషిలా అగుపించాడు. పాతి కేళ్ళకు మించి వుండదు అతడి వయసు.**

రాధాకృష్ణ చేతిలో వున్న ఫైల్లో నుంచి పదవ తరగతి మార్కుల జాబితాను బయటకు తీశాడు. ఆ జాబితామీద కుడివైపు కార్నర్‌లో ఓ అమ్మాయి ఫోటో అతికించబడి వుంది. మార్కుల జాబితా కిందిగా స్కూలు పేరున్న రబ్బరు స్టాంపు, దానిపైగా ఆకుపచ్చ సిరాతో ఆ స్కూలు హెచెమ్ పుష్పలత సంతకం వుంది.

ఆ మార్కుల లిస్టును పుష్పలత చేతికి అందించి "ఒక విషయంలో మీ సహాయం కోరి వచ్చాను" అన్నాడు రాధాకృష్ణ బాగా మర్యాద ధ్వనిస్తున్న గొంతుకతో.

"వివరంగా చెప్పండి" అన్నది ఆమె కాగితాన్ని తీసుకుంటూ.

అప్పుడతను –

"నా పేరు రాధాకృష్ణ. ఐటిసి లో పని చేస్తున్నాను. ఈ అమ్మాయి విషయమై చీరాల నుంచి వచ్చాను" అన్నాడు.

"చీరాల నుంచి వచ్చారా?" అన్నది పుష్పలత కొంచెం ఆశ్చర్యంగా.

"అవును మేడమ్ జరిగినదంతా మీకు వివరంగా చెబుతాను. రెండ్రోజుల క్రితం ఓ సాయంత్రం నేను విజయవాడ నుంచి చీరాలకు వచ్చిన బస్సులో నుంచి దిగుతున్నప్పుడు లేడీస్ సీటు మీద నాకు ఈ ఫైలు కనిపించింది. అప్పటికే అంతా దిగి వెళ్ళారు. చివరగా నేను దిగాను ఆ ఫైలు తీసుకుని. చూస్తే అందులో ఆ అమ్మాయి సర్టిఫికెట్లున్నాయి. టెన్త్ క్లాసు సర్టిఫికెట్ మీదున్న ఫోటో ఆధారంగా ఆ అమ్మాయి కోసం బస్టాండులో వెతికాను. కానీ ఎక్కడా కనిపించలేదు. అందులో ఆ అమ్మాయి పేరు తన్మయి అని వుంది. చివరకు ఎలాగైనా ఈ సర్టిఫికెట్లు ఆ అమ్మాయికి అందజేయాలని స్కూలు పేరున్న రబ్బరు స్టాంపు ఆధారంగా ఇక్కడకు వచ్చాను. ఇందులో టైపు, షార్టుహేండు, డిగ్రీ సర్టిఫికెట్లు కూడా వున్నాయి. ఈ తన్మయిని ట్రేస్ చెయ్యటంలో మీరు సహకరించాలి మేడం ప్లీజ్" అన్నాడు రాధాకృష్ణ అర్థింపుగా.

"నేనేం చెయ్యాలో నా నుంచి మీరు ఎలాంటి సహకారం అర్థిస్తున్నారో అర్థమ

య్యేట్లు చెప్పండి" అన్నది పుష్పలత. తలలో కుడివైపు పెట్టుకున్న ఎర్ర గులాబీ పువ్వును జారిపోకుండా వెనక్కు నెట్టుకుంటూ –

"ఈ తన్మయి ఫోటో చూసి ముందు ఈ అమ్మాయిని గుర్తు చేసుకునే ప్రయత్నం చెయ్యండి. ఆరేళ్ళ క్రితం తన్మయి ఈ స్కూల్లో చదివింది. బాగా బ్రిలియంట్ స్టూడెంటయినా, మరీ బాడ్ స్టూడెంటయినా టీచర్లకు బాగా గుర్తుండిపోతారు. తన్మయి ఈ రెండింటిలో ఏ కోవకు చెందినదైనా మీకు బాగా గుర్తుండే అవకాశం వుంది. ఈ సర్టిఫికెట్లలో వున్న మార్కులు చూస్తే ఈ అమ్మాయి తెలివైన దానిలాగే వుంది. అందువల్ల మీరు ఈ అమ్మాయిని గుర్తు చేసుకునే ప్రయత్నం చెయ్యండి. తన్మయిది ఈ వూరేనా? లేక దగ్గర్లో వున్న ఏదైనా వూరి నుంచి ఇక్కడకు వచ్చేదా? అలాగైతే ఏ వూరు? ఆమె గురించిన ఇతర వివరాలు ఏమిటి? ప్లీజ్! గుర్తు చేసుకోండి హెచెమ్‌గారూ" కొంచెం ఆత్రంగా అన్నాడు రాధాకృష్ణ.

పుష్పలత కొంచెం నిదానంగా నవ్వి "అంత అవసరం లేదు. ఈ అమ్మాయి నాకు బాగానే తెలుసు" అన్నది జారి ఒళ్ళో పడిన ఎర్ర గులాబీని మళ్ళీ తల్లో పెట్టుకొని.

"థ్యాంక్‌యూ మేడమ్. ఐతే వివరాలు చెప్పండి. ఇప్పుడే ఈ ఫైలునూ అమ్మాయికి అందజేస్తాను" అన్నాడు నిల్చునే ప్రయత్నం చేస్తూ.

"ప్లీజ్ కూర్చోండి రాధాకృష్ణా. కానీ ఇప్పుడు ఈ తన్మయి ఈ వూళ్ళో లేదు. ఐనా వివరాలు తెలుసుకోవటం ఏమంత కష్టం కాదు."

"ఎలాగో చెబుతారా?"


"చాలా సింపుల్. ఈ అమ్మాయి అక్కయ్య వేదవతి సంగీతం టీచర్‌గా ఈ వూళ్ళోనే వుంటోంది. ప్రస్తుతం మా పిల్లలకు సంగీతం నేర్పుతోంది. ఈ అమ్మాయి తల్లి, తండ్రి ఇక్కడే వుంటున్నారు. వాళ్ళనడిగితే తన్మయి ఎక్కడ వుంటున్నదో సులభంగా తెలుస్తుంది" అని బల్లమీద వున్న బెల్లు నొక్కింది.

ఓ రెండు నిముషాలకు ప్యూను రాగానే గంట కొట్టమని చెప్పింది.

ఆ పైన పది నిముషాలకు –

"రండి మా ఇంటికి వెళదాం. ఈ టైముకే వేదవతి మా పిల్లలకు సంగీతం నేర్పటానికి వస్తుంది. అందుకే పది నిముషాలు ముందుగా ఇంటి బెల్లు కొట్టించాను" అన్నది నవ్వుతూ పుష్పలత.

## వేసవి వచ్చిందంటే...



అన్నప్రాసన రోజునే బాలభానుడు
ఆవకాయ నంజుకుంటానంటే
ఎలా?
ఆయనం మారిందో లేదో అప్పుడే
ఎండల వాయనం మొదలైంది
సుప్రభాతం నుంచే భానుడు
మన ఈపుల పెనాలపై
వాడి కిరణాల పెసరట్టు దాడి
వేసవి వచ్చీ రాగానే
ఆదిలోనే హంసపాదులా
వచ్చేసింది అప్పుడే నీటి కొరత
సాగునీరు తాగునీరు అందని
జనాలు
మూటాముల్లె సర్దుకొని
ఎండిన కాసారాల్లోంచి తరలిపోయే
పక్షుల్లా వలసలు...
వేసవి వచ్చిందంటే
విద్యార్థులకు మాత్రం ఎంతో హాయి
గుండెల్లోని పరీక్షల ఎండలు
సమసిపోతే మాత్రం
మండుటెండల్లోనైనా సరే
వారంతా పండువెన్నెల్లో
విహరించే మురళీధరులే
రెక్కలు కట్టుకొని
వూరూరా ఎగిరే
అందాల సీతాకోక చిలుకలే

– బద్ది నాగేశ్వరరావు

"థ్యాంక్యూ మేడమ్" అన్నాడు రాధాకృష్ణ.

"నో మెన్షన్ మిస్టర్ రాధాకృష్ణా. మీలాంటి మనుషులు చాలా అరుదుగా వుంటారు. ఎవరైనా కొత్తవ్యక్తి మన వీధిలో మనకు తెలిసిన మనిషి గురించిన ఎడ్రసు అడిగితేనే చెప్పటానికి బద్ధకించే మనుషులున్న ఈ సమాజంలో ఎక్కడో బస్సులో దొరికిన ఫైలును దాని సొంతదారుకు అప్పగించాలని ఇంత దూరం వచ్చారు. ముందుగా ఆ అమ్మాయి తరఫున నేను మీకు కృతజ్ఞతలు చెబుతున్నాను" అన్నదామె అతడి పక్కనే నడుస్తూ.

రాధాకృష్ణ ఆమె మాటలతో కొంచెం బిడియపడ్డాడు. ఛాతీ పొంగి షర్టు టైటయి నట్టుగా అనిపించింది.

స్కూల్లో నుంచి రోడ్డు మీదకు వచ్చారు. అప్పటికే టీచర్లూ, పిల్లలూ వెళ్ళిపోయారు.

ఆమె ఓ రిక్షాను పిలిచింది.

ఎటో చూస్తున్న అతడిని చూసి "ఎక్కండి" అన్నది తనూ ఎక్కడానికి సిద్ధపడుతూ.

"మీరెక్కండి. నేను ఇంకో రిక్షాలో వస్తాను" అన్నాడు రాధాకృష్ణ.

పుష్పలతకు నలభై యేళ్ళుంటాయి. కానీ ఇంకో ఐదారేళ్ళు తక్కువ వయసున్నదానిలా వుంటుంది. ఆమె కళ్ళల్లో వున్న ఆకర్షణను రాధాకృష్ణ చాలాసేపటి నుంచీ తట్టుకోలేకుండా వున్నాడు.

"నో ప్రాబ్లెం ఎక్కండి" అంటూ ముందు తను ఎక్కింది పుష్పలత రిక్షాలోకి.

మరేమీ ఆలోచించకుండా రాధాకృష్ణ కూడా రిక్షాలోకి ఎక్కాడు.

కొంచెం ముందుకు వెళ్ళిన తర్వాత రాధాకృష్ణను పిలిచింది పుష్పలత.

ఏమిటన్నట్టు చూశాడు అతను.

"నేనొక ప్రశ్న అడుగుతాను. నిజాయితీగా జవాబు చెబుతారా? " అన్నది పుష్పలత.

తల వూపాడు.

"మీకు పెళ్ళయిందా?"

"ఇదేనా మీరడగదల్చుకున్న ప్రశ్న?" అడిగాడతను.


"కాదు ఇంకొకటి వుంది. ముందు దీనికి జవాబు చెప్పండి"

"కాలేదు"

"అనుకున్నాను" అన్నది వెంటనే.

"తన్మయి అమ్మాయి కాబట్టి ఇప్పుడో ఇరవై యేళ్ళ వయసుంటుంది కాబట్టి మీకూ పెళ్ళి కాలేదు కాబట్టి ఆ ఫైలు ఇవ్వటానికి తన్మయిని వెతుక్కుంటూ ఇంత దూరం శ్రమపడి వచ్చారు అంతే కదూ?" అనడిగింది పుష్పలత నవ్వి.

"అవునండీ అంతేనేమో సరిగ్గా నాకూ తెలీదు. ఒకసారి నా సర్టిఫికెట్లు కూడా పోయాయి. చాలా ఇబ్బంది పడ్డాను. ఆ బాధేమిటో నాకు తెలుసు. అందుకే ఇలా బయల్దేరాను. ఐనా ఈ దర్యాప్తులో ఓ థ్రిల్ కూడా వుంది."



## హీరోయిన్ల తమ్ముళ్ళంటే మోజు!

**నా**గార్జున సరసన నటిస్తున్న బాలీవుడ్ భామ ఆయేషా తాకియాకి బాలీవుడ్ హీరోయిన్ల తమ్ముళ్ళంటే మహా మోజంటూ ముంబాయి జనాలు జోకులేసుకుంటున్నారు. ముందు మనీషాకొయిరాలా తమ్ముడు సిద్ధార్ద్ కొయిరాలాతో అమ్మడు చెట్టాపట్టాలేసుకుని తిరిగింది లెండి! కొన్నాళ్ళకి అది బెడిసికొట్టడంతో అమీషా పటేల్ తమ్ముడు అస్మిత్ పటేల్‌తో ప్రేమాయణం నడిపింది. ఇప్పుడేమో శిల్పాశెట్టికి వరుసకు సోదరుడయ్యే మరో వ్యక్తితో తిరుగుతోందంటూ హిందీ పత్రికలు కోళ్ళై కూస్తున్నాయి. దాంతో హీరోయిన్ల తమ్ముళ్ళంటే అమ్మడికెంత మోజంటూ జోకులేసుకోవటం హిందీ జనాల వంతయింది.

"మీ ప్రయత్నం ఫలించి మీరు తన్మయిని కలుసుకోవాలని కోరుకుంటున్నాను" అన్నది మెచ్చుకోలుగా అతని చేతిమీద చెయ్యేసి నొక్కుతూ.

ఆ చర్యతో రాధాకృష్ణకు గొంతులో తడారిపోయి మాట పెగలక పెదవులను కదిలించాడు. కానీ మాట బయటకు రాలేదు.

ఇంతలో ఓ ఇంటి ముందు రిక్షా ఆగింది.

ముందు పుష్పలత దిగి "ఇక దిగండి" అన్నది సన్నగా నవ్వుతూ.

దిగి చూస్తే ఎదురుగా నీలిరంగు వేసిన ఓ డాబా ఇల్లు కనపడింది.

"ఇదే మా ఇల్లు" అన్నది.

పుష్పలత పేరున్న ఓ నేమ్ ప్లేటు గేటుకు వేలాడుతోంది.

ఆమె గేటు తీస్తున్నప్పుడు ఓ ఇద్దరు మనుషుల రాగాలాపన దానితోపాటు ఫిడేలు వాయిద్యం రాధాకృష్ణకు వినిపించాయి. తన్మయి అక్క వేదవతి అక్కడ వున్నట్లుగా రాధా కృష్ణ అర్థం చేసుకున్నాడు.

"యూ ఆర్ లక్కీ" అన్నది పుష్పలత గేటు నెట్టి లోపలకు నడుస్తూ.

ఏమనాలో అతడికి తోచలేదు. మౌనంగా వుంటే బావుండదనుకుని "అంతా మీ దయ" అన్నాడు తను.

ఎలాంటి భావమూ లేకుండా నవ్వింది పుష్పలత.

ముందు గదిలోకి వెళ్ళేసరికి కుర్చీలో కూర్చున్న వేదవతి పుష్పలతను చూసి ఫిడేలు పట్టుకునే లేచి నిల్చుంది గౌరవ సూచకంగా.

అక్కడే వున్నే ఇంకో కుర్చీలో రాధాకృష్ణను కూర్చోమని అతడిని వేదవతికి పరిచయం చేసింది.




"ఐతే చెల్లి కోసం వచ్చారా?" అన్నది వేదవతి.

రాధాకృష్ణ తల వూపాడు. తన్మయికీ, వేదవతికీ చాలా దగ్గర పోలికలున్నాయని అనుకున్నాడతను.

"ఇప్పుడు తన్మయి ఎక్కడ వుంది?" అడిగింది పుష్పలత.

"తెనాల్లో మా పిన్ని గారింట్లో వుంది" వేదవతి చెప్పింది.

"ఎడ్రసు రాసివ్వు"

రాధాకృష్ణ ఇచ్చిన ఓ పుస్తకంలో తెనాల్లో వాళ్ళ పిన్నీ వాళ్ళ ఎడ్రసు రాసిచ్చింది వేదవతి.

ఇక అక్కడ తను వుండి చేసేదేమీ లేదని అనుకుని వాళ్ళిద్దరికీ కృతజ్ఞతలు తెలియజేసి అక్కడి నుంచి బయలుదేరాడు.

పుష్పలత కూడా అతడితో బయటకు వచ్చి –

"నేనూ అటే వస్తున్నాను పదండి" అన్నది.

రోడ్డు మీదకు వచ్చిన తర్వాత తనే రిక్షా పిలిచి ఎక్కి కూర్చుని అతడిని కూడా ఎక్కమన్నది.

రిక్షా కదిలాక "నా పని ఇంత సులభంగా అవుతుందని అనుకోలేదు. మీరు బాగా సహకరించారు" అన్నాడు అతను. పుష్పలత స్ప్రే చేసుకున్న మేడ్ మేక్స్ బాడీ స్ప్రే పరిమళం అతడిని ఘాటుగా తాకుతోంది.

"అప్పుడప్పుడూ మా వూరికి వస్తూ వుండండి" అన్నది పుష్పలత.

"ఇంక పనేముంది?" అన్నాడు రాధాకృష్ణ.

"పనే వుండాలా? మీకింత సహకరించిన నన్ను చూడ్డానికి రాకూడదా?" చనువుగా అన్నది నామె.

అతనికి ఏం చెప్పాలో తెలీక చివరకు ఓ వెర్రినవ్వు నవ్వాడు.

బస్టాండులో పుష్పలత, రాధాకృష్ణను ఇలా అడిగింది.

"పోగొట్టుకున్న సర్టిఫికెట్లను తిరిగిచ్చినందుకు కృతజ్ఞతగా తన్మయి దగ్గర ఏం తీసుకుంటారు?"

"నేను ప్రతిఫలం ఆశించి ఈ పని చెయ్యడం లేదు"

"ఐనా సరే తన్మయి ఏదైనా ఇస్తే తీసుకుంటారా?"

"తీసుకుంటాను"

"ఏమిచ్చినా తీసుకుంటారా?" మళ్ళీ అడిగింది.

"అంటే?"

"ఆలోచించండి మీకే తెలుస్తుంది. చాలా ఈజీ" అన్నది.

కొంచెంసేపు ఆలోచించి ఇక ఆ విషయాన్ని వదిలేశాడు.

ఇంతలో బస్సు వచ్చింది. అతను బస్సులోకి ఎక్కబోయే ముందు అతడితో కరచాలనం చేసి –

"డోంట్ ఫర్‌గెట్ మి" అన్నది అతడి కళ్ళల్లోకి చూస్తూ.

ఆ కళ్ళలోని ఆకర్షణ నుంచి తప్పించుకోవటం అతనికి చాలా కష్టమయ్యింది. లేకపోతే అతడు ఆ రోజు పుష్పలత ఇంట్లోనే వుండిపోయేవాడు.

❋ ❋ ❋

తెనాలిలో ఆ ఇంటిని తెలుసుకోవటం రాధాకృష్ణకు ఏమంత కష్టం కాలేదు.

తన్మయి బాబాయి ఇంట్లోవాళ్ళకు తనని తాను పరిచయం చేసుకుని తను ఎందుకు వచ్చిందీ చెప్పాడు రాధాకృష్ణ.

"ఈ సర్టిఫికెట్ల దర్యాప్తులో తన్మయిని అన్వేషిస్తూ వచ్చాను" అన్నాడు చివరగా.

"అలాగా రాత్రే తన్మయి వాళ్ళ మేనమామ గారింటికి హైదరాబాద్ వెళ్ళింది" అన్నాడు తన్మయి బాబాయి వెంకటపతి.

"ఆ ఎడ్రసు ఇస్తారా?" అనడిగాడు రాధాకృష్ణ ఆయన్ను.

"మీకెందుకులెండి శ్రమ. ఓ పది రోజుల్లో తన్మయి ఇక్కడకు వస్తుంది. అప్పుడు చెబుతా ఈ విషయం గురించి"

"కాదండీ ముందు ఎడ్రసు చెప్పండి" ఆమెను అర్జంటుగా కలుసుకోవాలి"

అక్కడే వున్న వెంకటపతి భార్య "ఏమో వాళ్ళ అడ్రసు మాకు తెలీదు" అన్నది కొంచెం మొండిగా.

ఆశ్చర్యంగా ఆమెను చూశాడు రాధాకృష్ణ.

అవునండీ వాళ్ళకీ మాకూ మాటలు లేవు. వాళ్ళ ఎడ్రసు మాకు తెలీదు. ఇక మీరు వెళ్ళి రండి" అని వెంకటపతి ఇంట్లోకి వెళ్ళి ఐదు నిముషాలకు బయటకు వచ్చాడు.

అలా వచ్చి రాధాకృష్ణ భుజం మీద చెయ్యి వేసి "రండి మనం మాట్లాడుకుందాం" అని బయటకు తీసుకు వచ్చి –

"మీరు చాలా శ్రమ తీసుకుని ఈ దర్యాప్తుకు వచ్చారు. ఖర్చులకు ఇది వుంచండి" అని జేబులో నుంచి వెయ్యి రూపాయలు తీసి




**ఇటీవల విజయవాడలో 'రమ్యభారతి' సాహిత్య త్రైమాసపత్రిక ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.**

**ఈ సందర్భంగా అధ్యక్షోపన్యాసం చేస్తున్న ప్రముఖ వ్యంగ్య కవి శ్రీ పొన్నూరు వేంకట శ్రీనివాసులు, ఈ కార్యక్రమంలో 'ప్రస్థానం' సంపాదకులు శ్రీ తెలకపల్లి రవి, ప్రముఖ కవి శ్రీ సోమేపల్లి వెంకటసుబ్బయ్య, కళాభాందవ శ్రీ నూశెట్టి రామ్మోహనరావు, విశాలాంధ్ర ఆదివారం అనుబంధం చీఫ్ సబ్ ఎడిటర్ శ్రీ ముత్యాల ప్రసాద్, శ్రీ లక్కోజు బ్రహ్మం, రమ్యభారతి సంపాదకులు చలపాక ప్రకాష్ తదితరులు ప్రసంగించారు.**

అతడికి ఇవ్వబోయాడు.

వద్దన్నాడు రాధాకృష్ణ.

"మీరు ఆశించినంత నేనివ్వలేను. మాయందు దయతో ఇవి వుంచండి" అని మళ్ళీ డబ్బు ఇవ్వబోయాడు.

రాధాకృష్ణ ఆయన పట్టునుంచి విడిపించుకుని –

"నా ఎడ్రసిస్తాను. తన్మయి వచ్చినాక నన్ను కలవమని చెప్పండి" అని తన విజిటింగ్ కార్డును ఆయనకు ఇచ్చి అక్కడ నుంచి బయట పడ్డాడు.

❋ ❋ ❋

తెనాలి నుంచి వచ్చినమూడో రోజున రాధాకృష్ణకు ఆ రోజు పోస్టులో ఓ ఉత్తరం వచ్చింది. ఫ్రమ్ ఎడ్రసు చూస్తే తన్మయి తెనాలి అని వుంది. గులాబిరంగు కవరు అది.

ఆత్రుతతో ఆ కవర్ని ఓపెన్‌చేసి అందులో నుంచి కాయితాన్ని బయటకు తీశాడు. అందులో ఇలా వుంది.

శ్రీ రాధాకృష్ణగారికి –

నమస్కారం. నేను తన్మయిని. మీరు తెనాల్లో మా బాబాయిగారింటికి వచ్చినప్పుడు నేను వరండా పక్కనే వున్న గదిలోనే వున్నాను. మీ మాటలు విన్నాను. నేను హైదరాబాద్ వెళ్ళినట్టుగా మీకు కావాలనే అబద్ధం చెప్పారు. ఎందుకలా చెప్పారో వివరంగా రాస్తాను. అందుకు తగిన కారణం వుంది. ఏమిటంటే –

మీకుదొరికిన సర్టిఫికెట్లలో వున్న నా డిగ్రీ సర్టిఫికెట్ అసలైనది కాదు. అది నకిలీ సర్టిఫికెట్. డబ్బుతో దాన్ని కొన్నాము. ఓ ఉద్యోగం కోసం మా వెంకటపతి బాబాయి దాన్ని ఎక్కడి నుంచో కొనుక్కుని వచ్చాడు. ఈ విషయం మా పిన్నికి కూడా తెలుసు. మీరు ఆ దొంగ సర్టిఫికెట్ గురించి ఎంక్వయిరీ చేస్తున్నారనుకుని మా వాళ్ళు మీకు సహకరించకుండా వీలయినంత త్వరగా మిమ్మల్ని అక్కడి నుంచి పంపే ప్రయత్నం చేశారు. మా బాబాయి మిమ్మల్ని డబ్బుతో కొనాలని ప్రయత్నించాడు. ఇదీ విషయం.

ఏమైనా నా సర్టిఫికెట్లను భద్రపరిచి తిరిగి నాకందించే ప్రయత్నం చేసినందుకు కృతజ్ఞతలు. ఆ సర్టిఫికెట్ల ఫైలును తీసుకుని రెండు మూడు రోజుల్లో తెనాలి మా బాబాయి గారింటికి రండి. కృతజ్ఞతగా మీకు ఏమీ ఇచ్చుకోలేని నిరుద్యోగిని.

కానీ ఒక్కటి మాత్రం చెయ్యగలను. మా పిన్ని వంట బాగా చేస్తుంది. మీరు ఇక్కడకు వస్తే మా పిన్ని చేతి రుచికరమైన భోజనాన్ని మాత్రం మీకు దగ్గరుండి కొసరి కొసరి వడ్డించగలను. కృతజ్ఞతలతో – తన్మయి.

ఆ క్షణాల్లో రాధాకృష్ణ కళ్ళ ముందు పుష్పలత రూపం కదలాడింది.

←